జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

బుధవారం 12,ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు : 8


## బీరు బాబులకు చేదు వార్త.. తెలంగాణలో బీర్ల ధరలు పెంపు..

**- తెలంగాణలో బీర్ల ధరలను 15శాతం పెంచుతూ ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ**

**- పెరిగిన ధరలు ఈరోజు నుంచి అమల్లోకి రానున్నాయి**



GOVERNMENT OF TELANGANA
REVENUE (EXCISE-II) DEPARTMENT

Memo No.1724/Ex.II (1)/2025, Dated: 10.02.2025

Sub: TGBCL – Basic Price Revision of Domestic Beer – Orders – Issued.

Ref: 1. Price Fixation Committee Report for the year 2024-25.
2. From TGBCL, Managing Director, Hyderabad, Lr.No. TGBCL/I/2024-25, dated 20.01.2025.
3. GO Ms No.289, Revenue (Ex-II) Department dated 30.11.2016.
4. GO Ms No.142, Revenue (Ex-II) Department dated 30.06.2017.
5. Memo No.17327/Ex-II (1)/2022-1, dated 18.05.2022.

***

In the circumstances reported by the Managing Director, Telangana Beverages Corporation Limited, Hyderabad in the reference 2nd cited, after careful examination of the matter, Government hereby permit him to implement the Price Fixing Committee (PFC) recommendations (from a to h of the report) for the year 2024-25 on Beer basic price revision with increase in MRP of existing beer brands in line with the increase in supplier price recommended by the Price Fixing Committee vide reference 1st cited along with 'MRP rounding off' as applicable in terms of guidelines issued vide references 3rd & 4th cited duly making suitable adjustment in Additional Excise Duty (AED) as in reference 5th cited above.

2. Stocks held by IMFL depots including stock in transit be sold at revised MRP rates.

3. This order shall come in to force with effect from 11.02.2025.

4. The Commissioner, Prohibition & Excise, Hyderabad and the Managing Director, Telangana Beverages Corporation Limited, Hyderabad shall take further necessary action in the matter.

S.A.M. RIZVI
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To,
The Commissioner, Prohibition & Excise and Managing Director, Telangana Beverages Corporation Limited, Hyderabad.

Copy to:
The Accountant General, Telangana, Hyderabad.
The PS to the Prl. Secretary to Hon'ble CM
The PS to Min (P&E)
The PS to Spcl CS (Finance).



**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):**

తెలంగాణలో బీర్ల ధరలు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ ఎక్సయిజ్ శాఖ కు ప్రభుత్వం నుండి ఆదేశాలు పంపించారు. ప్రతి బీరు ఏంఆర్పి పై 15% రేటు పెంచనున్నారు. దీంతో లైట్ బీర్ పై 22 రూపాయలు భారం పడనుంది. కింగ్ ఫిషర్ లైట్ బీర్ లాంటివి ప్రస్తుతం ఎక్కడ లభించటం లేదు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బీర్ల రేట్లు పెరిగినప్పటికి అన్ని బ్రాండ్ల బీర్లు లభ్యమవుతున్నాయని సంతోష పడుతున్నారు.

## అధిక ధరకు అమ్మకాలు..!

# మద్యం మాఫియాకు రెక్కలు..!




- మద్యం మాఫియా కు అండగా కీలక అధికారి..?
- పాత మద్యానికి కొత్త ధరలు విధించి అమ్మకాలు..!
- రాజ్యమేలుతున్న కల్తీ మద్యం పట్టించేది..?
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మద్యం ప్రియులు..!
- కమలాపూర్ లో మద్యం మాఫియా ఆడిందే ఆట..?
- మండలంలో మూడు బార్లుగా బెల్ట్ షాపులు..!
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు..?
- ప్రభుత్వ నిబంధనలు పాటించని వ్యాపారస్తులు



**కమలాపూర్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి న్యూస్**

ప్రభుత్వాలు మద్యం ధరలు పెంచడంతో మద్యం మాఫియాకు రెక్కలొచ్చి ప్రజల రక్తాన్ని పీల్చుకు తాగేస్తున్నాయి,అందిన కాడికి దోచుకో..!అడ్డదారిలో సంపాదించుకో..!అనే సామెతను మద్యం మాఫియా ఇక్కడ అనుసరిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన బీర్ ధరలు పెంపకం ప్రకటన జారీ కాకముందే మద్యం ధరలు పెరిగాయి అంటూ మధ్యాహ్నం లోపే ధరలు పెంచేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని వైన్ షాపులు బరితెగించాయి.పాత మద్యానికి 150 రూపాయలు లైట్ బీర్ ఉంటే 180 రూపాయలు వసూలు చేశాయి. స్ట్రాంగ్ బీర్ కు 160 రూపాయలు ఉంటే 190 రూపాయలు వసూలు చేశాయి. ప్రజల వ్యసనాలు అసరా చేసుకొని మద్యం వ్యాపారులు మూడు పువ్వులు ఆరుకాయల్లాగా వర్ధిల్లాయని పలువురు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

## త్వరలో జరగబోయే ఎంపిటిసి,జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

**- రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో జిల్లా కలెక్టర్ దివాకర**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

త్వరలో జరగబోయే ఎంపిటిసి,జడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..87-ఎంపిటిసి, 10-జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ,నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పరుచుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చా తప్పకుండా పాటిస్తూ..

వివరాలు 2లో..

## ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సహకరించండి

**- గుంటూరు పల్లి, బొల్లికుంట రైతులతో కలెక్టర్ సత్య శారద సమావేశం**




**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):**

మామునూర్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సహకరించాలని కలెక్టర్ డా. సత్య శారద అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి ఆర్ అండ్ బి ఇరిగేషన్ రెవెన్యూ శాఖల అధికారులతో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు భూ సేకరణకై గుంటూరు పల్లి, బొల్లికుంట గ్రామాలకు చెందిన రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ కి ఎయిర్ పోర్ట్ రావడం ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన నగరాల్లో వరంగల్ కూడా ఒక స్థానం కలిగి ఉంటుందని, ఇందుకు ప్రతి ఒక్కరైతు సహకరించాలి అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎయిర్ పోర్ట్ సర్వేకు..

వివరాలు 2లో..

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్



**మంగపేట, ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):** మంగపేట మండలం తిమ్మంపేట గ్రామంలో సోమవారం రోజున జరిగిన అగ్ని ప్రమాదానికి నిరుపేద రాలైన గాంధార్ల సమ్మక్క ఇల్లు పూర్తిగా దగ్ధం అయిపోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఏడు నూతుల ఈశ్వర్ చంద్ శర్మ ఆ బాధ్యత కుటుంబానికి నాలుగు వేల రూపాయలు ఆర్థిక సాయం వారి ట్రస్టు సభ్యుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ట్రస్ట్ గార్డెన్సీ జై భీమ్ రామ్మోహన్, ట్రస్ట్ మండల అధ్యక్షులు ఈశ్వర్ చంద్, ట్రస్టు సభ్యులు కోటి, మురళి, తిమ్మంపేట గ్రామస్తులు పూసల నర్సింగరావు, జాడి రాంబాబు , తదితరులు పాల్గొన్నారు. 1

## పోలీస్ కమిషనర్ ను కలసిన నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):** నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ మరియు రాష్ట్ర ముఖ్య సలహాదారులు తోట బాబన్న ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వికలాంగుల చట్టం-2016 గూర్చి తెలిపే వాల్ పోస్టర్ లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వికలాంగుల సమస్యల గురించి పోలీస్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం అందజేశారు. వరంగల్ జిల్లాలో వికలాంగులపై దాడులు, దౌర్జన్యాలు, భూ ఆక్రమణలు, అక్రమ కేసులు వంటివి కొన్నిచోట్ల జరుగుతున్నాయి. వీటిపై 2016- దివ్యాంగుల చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా 2016-దివ్యాంగుల చట్టం గూర్చి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. అందులో జిల్లా వికలాంగుల కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలని, అదేవిధంగా 2016 - దివ్యాంగుల చట్టం గూర్చి తెలిపే వాల్ పోస్టర్ లను జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో పెట్టాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, కోశాధికారి దీకొండ సాయిరామ్, సభ్యులు ఎండి సాదిక్ పాల్గొన్నారు. 3

## శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ఐదు రోజులపాటు భజనలు



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 11:** గణపురం మండలంలోని ధర్మ రావు పేట శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం నుండి శనివారం వం-కు ఐదు రోజులపాటు ధార్మిక కార్యక్రమంలో భాగంగా భజనలు నిర్వహించనున్నారుధర్మరావు పేట దేవాలయంలో భజనలకు అవకాశం కల్పించిన వరంగల్ ఉమ్మడి జిల్లా టిటిడి కోఆర్డినేటర్ రామిరెడ్డి కృష్ణమూర్తికి ఉమామహేశ్వర సేవా సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతానికి గ్రామస్థులు భజన మండలి సభ్యులు సహకరించాలని సుభాష్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

# అధిక ధరకు అమ్మకాలు..! మద్యం మాఫియాకు రెక్కలు..!

**కమలాపూర్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి న్యూస్**
ప్రభుత్వాలు మద్యం ధరలు పెంచడంతో మద్యం మాఫియాకు రెక్కలొచ్చి ప్రజల రక్తాన్ని పీల్చుకు తాగేస్తున్నాయి,అందిన కాడికి దోచుకో..!అడ్డదారిలో సంపాదించుకో..!అనే సామెతను మద్యం మాఫియా ఇక్కడ అనుసరిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన బీర్ ధరలు పెంపకం ప్రకటన జారీ కాకముందే మద్యం ధరలు పెరిగాయి అంటూ మధ్యాహ్నం లోపే ధరలు పెంచేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని వైన్ షాపులు బరితెగించాయి. పాత మద్యానికి 150 రూపాయలు లైట్ బీర్ ఉంటే 180 రూపాయలు వసూలు చేశాయి. స్ట్రాంగ్ బీర్ కు 160 రూపాయలు ఉంటే 190 రూపాయలు వసూలు చేశాయి. ప్రజల వ్యసనాలు అసరా చేసుకొని మద్యం వ్యాపారులు మూడు పువ్వులు ఆరుకాయల్లాగా వర్ధిల్లాయని పలువురు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇదేంటని ఎవరైనా ప్రశ్నిస్తే ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో అని వినియోగదారులను మద్యం సిబ్బంది మాట్లాడుతున్నారని ఆవేదన చెందుతున్నారు.

**మాఫియా కు అండదండ ఎవరు..?**
మద్యం మాఫియా కు అండదండగా ఓ అధికారి ఉన్నట్లు పలువురు ఆరోపణలు ఉన్నాయి. ఎక్సైజ్ శాఖలోని ఓ అధికారి నెల నెల మామూళ్ళు ఇవ్వండి ఆ తర్వాత మీరేం చేసుకుంటారో చేసుకోమని హామీ ఇచ్చారని పలువురు గుసగుసలాడుతున్నారు.

**మండల కేంద్రంగా కల్తీ మద్యం సరఫరా..!**
కమలాపూర్ మండలంలోని రెండు వైన్ షాపులకు కల్తీ మద్యం వస్తున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజకీయ అండ దండలు, అధికారుల ఆశీర్వచనాలు వారికి మెండుగా ఉండడంతో కల్తీ మద్యం మండలంలో ఏరులై పారుతుందని విచారణ చేసే అధికారులే కరువయ్యారని పలువు విమర్శిస్తున్నారు.

**400కు పైగా బెల్ట్ షాపుల నిర్వహణ..?**
కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి, కమలాపూర్ కానిపర్తి రోడ్డు, ఉప్పల్ మెయిన్ రోడ్, శనిగరం, అంబాల, భీంపల్లి తదితర గ్రామాలలో బెల్ట్ షాపులు జోరుగా నడుస్తున్నాయి. మండలంలో సుమారు 400కు పైగా బెల్ట్ షాపులు నిర్వహణ జరుగుతుంటే కొన్ని బెల్ట్ షాపులు బార్లుగా మారి ప్రజలను అందిన కాడికి దోచుకుంటున్నారు. గుండేడు, మర్రిపల్లిగూడెం, మర్రిపల్లి, గోపాలపూర్, మాదన్నపేట, దేశరాజు పల్లి, పంగిడిపల్లి, వంగపల్లి గ్రామాలలో రాత్రిళ్ళు మద్యం ఏరులై తెల్లవార్లు మద్యం మత్తులోనే ప్రజలు అల్లాడిపోతున్నారు. కుటుంబాలు చిన్నభిన్నం అవుతున్న మద్యం మత్తులో ప్రజలు ఉండడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఊర్లను పంచుకున్న మద్యం మాఫియా..! జోరుగా దందా**
సిండికేట్ వ్యవహారం కొలిక్కిరాకపోవడంతో మద్యం మాఫియా మరో దందాకు శ్రీకారం చుట్టింది. మండలంలో ఉన్న ఆరు షాపులు 24 ఊర్లను పంచుకున్నారు. షాపుకు నాలుగు ఊర్లను పంచుకొని గ్రామాల్లో మద్యాన్ని ఏరులై పారించడమే ధ్యేయంగా పెట్టుకొని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. గ్రామాల్లో పంపించే బెల్టు మద్యం దందా అంతా కల్తీ మధ్యమేనని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్యం మాఫియాకు క్వార్టర్ పై 20 రూపాయలు బెల్ట్ షాపులు కట్టి ప్రజలకు 70 రూపాయలకు ఎక్కువ ధరలో విక్రయిస్తున్నారు. గ్రామాల నుండి వైన్ షాప్ ల వద్దకు కిలోమీటర్ల కొద్ది వెళ్లాలంటే పోలీస్ చెకింగ్ లు ఉండడంతో గ్రామాల్లోని రైతులు,యువత బెల్ట్ షాపులకు పరిమితమై రాత్రింబవళ్లు తాగి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులను అరికట్టి చట్ట ప్రకారం మద్యం ని అమ్మకాలు జరిపించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం తూతుమ్మూ రైడ్ లు చేసి చివరికి మద్యం మాఫియాకే సహాయ సహకారాలు అందిస్తున్నారని పలువురు గుసగుసలాడుతున్నారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల వ్యాప్తంగా జరిగిన మద్యం మాఫియా దందాపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, పోలీస్,టాస్క్ ఫోర్స్ డిపార్ట్మెంట్లు దృష్టి సారించి మద్యం మాఫియా ఆగడాలపై అడ్డుకట్ట వేసి, అధిక ధరలకు మద్యం విక్రయించకుండా గ్రామాల్లో మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు జరగకుండా చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మాఫియా యజమానులపై శాఖ పరమైన చర్యలు చేపట్టి సమాజాన్ని కాపాడాలని పలువురు విజ్ఞప్తులు చేస్తున్నారు. 41

# త్వరలో జరగబోయే ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
త్వరలో జరగబోయే ఎంపిటిసి,జడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు,సహాయ రిటర్నింగ్ అధికారులకు మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 87-ఎంపిటిసి, 10- జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ,నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పరుచుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చా తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. ఎంపిటిసి,జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్ఓలు నోటిఫికేషన్ జారీ చేసి,ఆరోజు నుండే ఎంపిటిసి,జడ్పీటీసీ స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ,ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ,నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా,వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతిఅంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని,వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి,అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో,విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే,తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే పోలింగ్,కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ,ఉపసంహరణ ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్ఓలు, సహాయ ఆర్ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశనం చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)సంపత్ రావు, ఎంపిడిఓలు,ఆర్ఓలు,ఏఆర్ఓలు పాల్గొన్నారు.

## ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సహకరించండి



సంబంధించిన భూములకు హద్దులు నిర్ణయించుటకు రైతులు సహకరించాలన్నారు. అలాగే రైతులు కోరిన విధంగా రోడ్డు కనెక్టివిటీ కి ప్రతిపాదనలు తయారుచేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఖిలా వరంగల్ తహసిల్దార్ నాగేశ్వర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో పురుగుమందు తాగి వ్యక్తి మృతి



వెంకటాపురం,ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని చిరుత పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి పురుగుమందు తాగి చనిపోయిన సంఘటన ఆ కుటుంబంలో విషాదం నింపింది. మృతుని కుటుంబ సభ్యులు,పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిరుతపల్లి గ్రామానికి చెందిన కచ్చులపు చంద్రావు 40సం,,వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న అతడు గత కొంతకాలంగా మద్యానికి బానిసై తిరుగుతూ ఉండేవాడని తెలిపారు. భార్య చాలాసార్లు మద్యం తాగవద్దని చెప్పినప్పటికి వినకుండా రోజు మద్యం తాగేవాడని,సోమవారం ఉదయం 7:30 గంటల ప్రాంతంలో మద్యం సేవించి ఇంటికి రావడంతో మొక్కజొన్న పంటకు నీళ్లు పెట్టే విషయంలో భార్యతో గొడవపడి మనస్థాపం చెంది ఇంట్లో ఉన్న గుర్తుతెలియని పురుగుమందు తాగడంతో అది గమనించిన భార్య రాణి తన మామగారైన కచ్చులపు సత్యంకు విషయం తెలిపింది. వెంటనే వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి,అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం ములుగు ఏరియా హాస్పిటల్ కి,అక్కడినుండి వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం చనిపోవడం జరిగింది. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని వెంకటాపురం ఎస్.ఐ కొప్పుల తిరుపతిరావు తెలిపారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు 45,116 రూపాయల విరాళం.

-మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి



రాయపర్తి, ,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి): పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారము రాయపర్తి మండలం లోని ఏకే తండా గ్రామలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాత్న,మరియు ఆలయ అభివృద్ధి కోసం గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలువగా, తనవంతుగా రూ,,విరాళంగా అందించినా మాజీ టీపిసిసి సెక్రెటరీ బిల్లా సుధీర్ రేడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సొమ్ల నాయక్,మాజీ సర్పంచ్ ఎల్లయ్య,మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, డీలర్ పేరి యా నాయక్, వసుంధర నాయక్, బద్రు నాయక్,మాజీ ఉప సర్పంచ్ రవి నా యక్, గ్రామస్తులు యూత్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. 24

## చందుపట్ల దేవేందర్ రెడ్డి ని పరామర్శించిన విద్యార్థి విభాగం నాయకుడు



ఐనవోలు ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి ): మంగళవారం వాగ్దేవి విద్య సంస్థల సెక్రెటరీ చందుపట్ల దేవేందర్ రెడ్డి మామ చాద రాఘవేందర్ రెడ్డి హైదరాబాద్ లో కాంటినెంటల్ హాస్పటల్ లో అనారోగ్యంతో ఉండగా హైదరాబాద్ కి వెళ్లి వారిని పసునూరి ప్రవీణ్(టోనీ) పరామర్శించారు . వారు పూర్తి ఆరోగ్యంతో కోలుకొని ఇంటికి తిరిగి రావాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకున్నట్లు విద్యార్థి విభాగం నాయకులు పసునూరి ప్రవీణ్ (టోనీ ) తెలిపారు.

# పన్నువసూళ్లలో వేగం పెంచాలి

-బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

-ఈ-సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్



వరంగల్ సిటీ, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి): పన్ను వసూళ్లలో వేగం పెంచి పురోగతి సాధించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. బల్దియా పరిధి నక్కల గుట్ట సర్కిల్ కార్యాలయంలో గల సి ఎస్ సి సెంటర్, ఈ-సేవా కేంద్రాన్ని కమిషనర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రోజు వారిగా పన్ను వసూళ్ల తీరును సిబ్బందిని అడిగి తెలుసుకొని నిర్వహిస్తున్న పన్ను వసూళ్ల నమోదు రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆర్థిక సం.ముగింపు దశకు చేరుకునే తరుణంలో పన్ను వసూళ్లలో వేగం పెంచి నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోవాలని, వినియోగదారులకు పన్ను చెల్లింపు సంబంధిత రసీదు అందజేయాలని ఇందుకోసం ప్రింటర్ ఏర్పాటు చేసుకోవడం తో పాటు రిజిస్టర్ లో నమోదు తప్పనిసరి అని, నెల వారి వసూళ్ల సంబంధ రికార్డు నిర్వహించాలని సూచించిన కమిషనర్ ప్రజల అవగాహన కోసం పన్నులు చెల్లించాలని కోరుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




టేకుమట్ల ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి): మండలంలోని ద్వారకపేట గ్రామంలో ఆర్.ఎం.పి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినారు. ఇట్టి కంటి వైద్య శిబిరానికి ద్వారకపేట గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేపించుకున్నారు 120 మంది పేషెంట్లకు కంటి పరీక్షలు నిర్వహించి 40 మంది పేషంట్లకు కంటిలో పొరలు శుక్లములు వచ్చినట్టుగా గుర్తించి వారిని హైదరాబాదులోని పుష్పగిరి కంటి హాస్పిటల్ నందు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేపిస్తామని లయన్స్ క్లబ్ జనరల్ సెక్రెటరీ ఆప్తాలామిక్ గుంటోజు వెంకన్న గ్రామ ప్రజలకు తెలియజేసినారు. ఇట్టి వైద్య పరమైన కంటి శిబిరాన్ని మన గ్రామంలో నిర్వహించినందుకు డాక్టర్ కత్తి సంపత్ కు మరియు లైన్స్ క్లబ్ వారికి ద్వారకపేట గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసినారు. మునుముందు కూడా ఇలాంటి వైద్య పరమైన శిబిరాలు మన గ్రామంలో నిర్వహించవలసిందిగా కత్తి సంపత్ ను గ్రామ ప్రజలు కోరగాతప్పకుండా ప్రతి సంవత్సరం లైన్స్ క్లబ్ వారిచే కంటి వైద్య శిబిరం నిర్వహిస్తానని గ్రామ ప్రజలకు తెలియపరిచినారు.

## అక్రమ ఇసుక రవాణా పై ఉక్కు పాదం

-ఇక ఇసుసురులకు చుక్కలే

-పట్టుబడితే ఇక అంతే సంగతులు

-ఎస్సై సురేష్




నరసింహులపేట ,ఫిబ్రవరి09 (ప్రజాజ్యోతి): జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు నర్సింహులపేట మండలంలో ఇసుక రవాణా దారులను ఉద్దేశించి స్థానిక ఎస్సై సురేష్ మాట్లాడుతూ మండలంలో ఇకనుండి ఎలాంటి అక్రమ ఇసుక రవాణాన్ని చేయకూడదని , అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ సురేష్ అన్నారు అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడితే కేసులు చటపరమైన నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమ ఇసుకను రవాణా చేసే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టామని ఇస్సాన్ రవాణా చేసే వ్యక్తులు తగు అనుమతులు తీసుకుంటే తప్ప ఇసుక రవాణాకు పాల్పడకూడదని ఎస్ఐ సురేష్ తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై శిక్షణ



ఆత్మకూరు, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి): త్వరలో నిర్వహించు గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆత్మకూరు మండలంలోని 16 గ్రామ పంచా యతీల సర్పంచులకు, వార్డు మెంబర్లకు ఎన్నికలు నిర్వహించుటకు గాను మండ లంలో మండలంలోని 16 గ్రామపంచాయతీలను ఆరు క్లస్టర్లకు గాను విభజించి 8 మంది స్టేజి వన్ అధికారులకు మరి యు 8 మంది సహాయ అధికారులకు తోపాటు, 16 మంది అధికారులను స్టేజ్ టు అధికా రు లుగా నియామకము కాబడి నారు. వారందరికీ మంగళవారం నామి నేషన్ల స్వీకరణ, పరిశీలన మరియు ఎన్నికల ప్రక్రియపై ఆత్మకూర్ జడ్పీహెచ్ఎస్ నందు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చడం జరిగినది. ఎన్నికల నిర్వహణ తది తర అంశాలపై శిక్షణ నిర్వహించారు. ఇట్టి శిక్షణ కార్యక్రమంలో అదనపు జిల్లా ఎన్నికల అధికారి ఎంపీడీవో ఎం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్ శిక్షణ నిర్వాహకులు నరేందర్ రెడ్డి, రామన్న గారలు మరియు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## కెసిఆర్ విజన్ తో పని చేశాడు...

-మోసపూరిత హామీలతో హామీలతో కాంగ్రెస్ గెలిచింది

-మైలారం గ్రామంలో దుర్గమ్మ,మారమ్మ పండుగ నిర్వహణకు 50,000 ఆర్థిక సహాయం అందించిన ఎస్.ఆర్.ఆర్.



రాయపర్తి, ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి): రాయపర్తి మండలం మైలారం గ్రామంలోత్వరలో జరుగనున్న దుర్గమ్మ తల్లి పండుగ ఉత్సవాలలో భాగంగా మారమ్మ పండుగ సందర్భంగా ఎస్సీ కాలనీ కుల పెద్దలకు వారికీ 50,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్సార్ .ఆర్. ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కుల సంఘము నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం

**టేకుమట్ల,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):** మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామం లోని అమ్మ గార్డెన్స్ లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల స్థాయిముఖ్య కార్యకర్తల సమా వేశానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పథకాలు పెట్టి గద్దెనెక్కి సంవత్సరం గడిచినా కూడా ఏఒక్కటి అమలు చేయకుండా మళ్లీమోసం చేయాలనె ఉద్దేశంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలల్లో లబ్ది పొందడానికి కాంగ్రెస్ రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయభరోసా ,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపథకాలపేర్లుచెప్పి పబ్బంగడుపుతూ ఎలాగైనాఎలక్షన్లో గెలవాలని చూస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు ఇంతవరకు ఏ ఒక్కరికి కూడా ఇవ్వ లేదు. సంవత్సరం గడుస్తున్నా వితంతువులకు, వృద్ధులకు, వికలాంగులకు కొత్త పింఛన్ ఇవ్వలేదు. ఇట్లాంటి మాయ మాటలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ పై ప్రజలల్లో వ్యతిరేకత ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ పాలనలో మన రాఘవరెడ్డి పేట చలివాగులో ఏ కాలంలోనైనా నీరు ప్రవహిస్తూనే ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు చలివాగులో చుక్కనీరు లేకుండా ఉండడం బోర్లు మరికొద్ది రోజులలో ఎత్తివేయడం జరుగుతు ందన్నారు. పంట పొలాలకు నీరు లేక ఎండి పోతే రైతన్నల గోస తప్పకుండా ఈ ప్రభుత్వానికి తగులుతుందని అన్నారు.ఇప్పటికైనా కెనాలి ద్వారా చలివాగులకు నీళ్లు విడవాలని పంట పొలాలకు నీరు అందించి రైతన్నలను ఆదుకోవాలని అన్నారు .కెసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాలే, కేసీఆర్ చేసినఅభివృద్ధిఎక్కడైనా కనపడు తుందని అన్నారు.దానికి అనుగుణ ంగా బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే స్థానిక సంస్థలఎన్నికల్లో టేకుమట్ల మండ లం నుండి అధికస్థానంలో





జడ్పిటిసి, ఎంపీటీసీ ల ను, సర్పం చులను గెలిపిం చుకొని బిఆర్ఎస్ పార్టీ సత్తా ఏంటో నిరూపి ంచాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశా రు. మాజీఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ పోతన వేణి ఐలయ్య ,ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ బందెల స్నేహలత నరేష్, మాజీ ఎంపిటిసి ఆది సునీత రఘు ,పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ దొడ్లకోటి ,మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరు పతి, మాజీ సర్పం చులు నేరెళ్ల శ్రీని వాస్,కొలి పాక రాజ య్య,సధాకర్, ఉద్దమారి మ హేష్, బిల్లకంటి ఉమే ందర్రావు,నల్లబెల్లి రవీందర్, వెలిశెట్టి సురేష్,పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాలలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

**గణపురం,ఫిబ్రవరి09 (ప్రజాజ్యోతి):** గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ పాఠశాలలో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ తిరుపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో100సీట్లు 7వ తరగతి నుండి 10 వ తరగతుల్లో మిగిలిన సీట్లకు అడ్మిషన్ నోటిఫికేషన్ ఇవ్వడం



జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తుందని ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈనెల 28వ తేదీలోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తిరుపతి సూచించారు.

## చైర్మన్ నాగయ్య, కమిటీ సభ్యులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**పరకాల, ఫిబ్రవరి 11 , ప్రజా జ్యోతి.** పరకాల పి ఎస్ సి ఎస్ చైర్మన్ తిరిగి బాధ్యతలు చేపట్టిన గుండెబోయిన నాగయ్య, కమిటీ సభ్యులు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని హన్మకొండలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కోర్టు ఆదేశాలతో తిరిగి చైర్మన్ బాధ్యతలు చేపట్టిన చైర్మన్ నాగయ్య, కమిటీ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పుష్పగుచ్చం అందచేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడి వ్యక్తి మృతి

**టేకుమట్ల ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):** మండలంలోని వెలిశాల గ్రామంలో చింతల రవి అనే వ్యక్తి తన కుటుంబంలోని భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా భరించలేక బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామంలో చింతల రవి అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా హెూటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు కొద్ది రోజుల క్రితం భార్యాభర్తల మధ్య వివాదం తలెత్తడంతో భార్య భర్తపైన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించి ఇద్దరు కలిసి మెలిసి ఉండాలని తీర్మానించడం జరిగింది. తదనంతరం నాలుగు రోజులక్రితం మళ్లీ వివాదం తలెత్తడంతో భార్య భర్తను వదిలి పుట్టింటికి వెళ్ళింది దానితో మనస్థాపానికి గురి అయిన చింతల రవి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం ఉదయం సుమారు 7:30 గంటల సమయంలో బహిర్భూమికి అని వెళ్లిన రజిని అనే వ్యక్తి చూసి గ్రామ మాజీ సర్పంచ్ స్వామి రావుకు తెలియజేయగా ఆయన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు



సమాచారం ఇవ్వడం జరిగింది వెంటనే స్పందించిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చింతల రవి అని గుర్తించి పంచనామా చేసి పోస్టుమార్టం కోసం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. మృతుని తల్లి రాజేశ్వరి ఫిర్యాదు మేరకు మృతుడు తన భార్య చింతల సునీత, అతని అత్తమామలు ఆనందపు సమ్మయ్య, భాగ్యలక్ష్మి,మృతుని మరదలు పూర్ణిమ, తోడల్లుడు ఎలగుండ రవి,అను వ్యక్తుల వల్ల మానసికంగా కృంగిపోయి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

## ఝాన్సీ రెడ్డిని గ్రామ దేవతల పండుగకు ఆహ్వానించిన కాంగ్రెస్ నేతలు



**రాయపర్తి,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):** పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోరాయపర్తి మండలం మైలారం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయ కులు, గ్రామస్తులు, ఫిబ్రవరి 13, 14వ తేదీన జరగనున్న శ్రీ శ్రీ దుర్గమ్మ , మారమ్మ గ్రామదేవతల పండుగ సందర్భంగా, గ్రామస్తులు నిర్వహిస్తున్న వేడుకలలో పాల్గొనాలని పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని, ఆహ్వానించిన కాంగ్రెస్ నేతలు.

## ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పాటించాలి.

**- పరకాల నడికూడ, ఎంపీడీఓలు.**




**పరకాల,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండవ గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల్లో బాగంగా పరకాల, నడికూడ మండలాల పరిధిలో నియమించబడిన స్టేజ్ 1,2 రిటర్నింగ్ అధికారులు, అస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు పరకాల రైతు వేదికలో రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన కె. రాంబాబుతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల, నడికూడ యంపిడిఓలు పెద్ది ఆంజనేయులు, చేతన్ కుమార్ లు మాట్లాడుతూ ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో విధులు నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల సంఘం జారీ చేసిన నియమ నిబంధనలు తూచ తప్పకుడా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల, నడికూడ మండలాల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.



## టేకుమట్ల వైన్ షాప్ లో పాతస్టాక్ ను కొత్తరేటు తో అమ్ముతున్న యాజమాన్యం

**టేకుమట,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని లక్ష్మీవైన్స్ షాప్ యాజమాన్యం తెలంగాణ రాష్ట్రంలో సోమవారం రోజున బీర్ల ధరలను ఒక బీరు మీద 30 రూపాయలు పెంచుతూనిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇది అదునుగా తీసుకున్న బ్రాండ్ షాప్ యాజమాన్యం ఇంతకు ముందు ఉన్నపాతస్టాక్ అమ్మడానికి సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట వంకు బ్రాండ్ షాప్ తెరుచుకోలేదని మండలంలోని మద్యం ప్రియులు తెలిపారు. ఒంటిగంట తర్వాత ఓపెన్ చేసి పాతస్టాక్ ను కొత్తస్టాక్ గా చూపుతూ ఒక్కో బీరుపై 30 రూపాయలు అదనంగావసూలు చేస్తూమద్యం ప్రియుల జేబులు ఖాళీ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు మండలంలోని అధికారులుఅందరూ తక్షణమే స్పందించి బ్రాండ్ షాప్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మండలంలోని మద్యం ప్రియులకు న్యాయం చేయాలని మద్యం ప్రియులుతెలిపారు.

## చింతం కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి , మాజీ ఎమ్మెల్యే చల్లా



**పరకాల,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):** వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతం సదానందం తల్లి వెంకటలక్ష్మి ఇటీవలే మరణించగా మంగళవారం జి డబ్ల్యూ ఎం సి 15వ డివిజన్ మొగిలిచెర్ల గ్రామంలో వారి ఇంటికి వెళ్లి వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు దుర్గమ్మ పండుగ కు ఆహ్వానం



**రాయపర్తి ,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఈ నెల 13,14 తేదీలలో జరుగనున్న దుర్గమ్మ తల్లి పండుగ ఉత్సవాలలో భాగంగా మారమ్మ పండుగ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొనాలని హన్మకొండ లోని తన నివాసంలోరాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మంగళ వారం ని కలిసి ఆహ్వాన పత్రికను అందించినకాలనీ కుల పెద్దలు గాడి పెల్లి రాములు, చిర్ర దర్గయ్య, గాడిపల్లి మల్లేష్, లింగాల కొమురయ్య, గాడిపల్లి రాజు,ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిలుగా మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, బి.ఆర్.ఎస్ మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, బైరు యాకన్న, బాధ రవి తదితరులు పాల్గొన్నారు. 29

## నివాళులర్పించిన నాయకులు



**పరకాల, ,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):**
పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ అన్న సోదా రామ్ దత్ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు సురేందర్ మొహరోలియా, సికింద్రాబాద్ లయన్స్ క్లబ్ చైర్మన్ ఆలోక్ కుమార్ జా, వాల్మీకి రాష్ట్ర అధ్యక్షులు రాజేష్, హనుమకొండ జిల్లా గ్రంధాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, రేగూరి విజయపాల్ రెడ్డి, ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, సోదా బాబూలాల్, సోదా బిషన్ దత్, నడిపెల్లి విజ్జన్ రావు, పత్తి ప్రభాకర్ , పిట్ట దేవేందర్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరీ దేవేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. 40

## నాట్య మంజరి అవార్డును పొందిన ములుగు బిట్స్ విద్యార్థిని

**-విద్యార్థిని ని అభినందించిన ప్రిన్సిపాల్ కె.రజనీకాంత్**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లాకు చెందిన ఓ విద్యార్థిని నాట్య కళా మంజరి అవార్డును పొందింది. ములుగు జిల్లా కేంద్రంలోని బిట్స్ హై స్కూల్ కు చెందిన 9వ తరగతి చెందిన విద్యార్థిని ఇ.వినూత్న కర్ణాటకలో శ్రీశాంతి కృష్ణ సేవా సమితి నిర్వహించిన నాట్య పోటీలలో పాల్గొని నాట్య కళా మంజరి అవార్డును పొందారు. అవార్డు పొందిన విద్యార్థిని వినూత్నకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలి పారు. బిట్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రజనీ కాంత్ పాల్గొన్నారు.

# కష్టకాలంలో అండగా నిలబడ్డ వాడే మనవాడు

**-కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్ లోకి భారీగా చేరికలు**

**-ఆరు నెలల్లో రేవంత్ రెడ్డి దిగిపోతాడు**

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**కొడకండ్ల /జనగామ, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి) :**
కెసిఆర్ విజన్ తో పనిచేసిన నాయకుడని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశాడని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి కెసిఆర్ అభివృద్ధి చేశాడని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు, కళ్యాణ లక్ష్మి, వృద్ధాప్య పెన్షన్ 2000, రైతుబంధు, రైతు బీమా, లాంటి ఎన్నో బృహత్తర పథకాలను సకాలంలో అమలు చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన ఏడాదిన్నర కాలంలోనే ప్రజలకు విసుగు పుట్టిందని అన్నారు. రైతు రుణమాఫీ సగం మందికి కాలేదని, రైతుబంధు వస్తదో రాదో తెలియదని, తులం బంగారం ఎవరికైనా ఇచ్చారా అని, వృద్ధులకు 4000 పెన్షన్, రేషన్ కార్డు లు, ఇందిరమ్మ ఇండ్లు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికల కోసమే పథకాల పేరు చెప్పి మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఏడాదిన్నర కాలంలోనే రేవంత్ రెడ్డి పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని, కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. ఆరు నెలల్లో రేవంత్ రెడ్డి దిగిపోతాడని అన్నారు. ఏడాదిన్నర కాలంలో గ్రామాలలో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పనులు మొదలు పెట్టలేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులను సైతం తీసుకెళ్లి పక్క నియోజకవర్గాలలో చేసుకుంటున్నారని అన్నారు. 100 కోట్లతో కొడకండ్ల టెక్స్టైల్ పార్కు మంజూరు చేపిస్తే దాన్ని మూలన పడేశారని దాని ఊసే ఎత్తటం లేదని విమర్శించారు. కష్టకాలంలో మనల్ని నమ్మి అండగా నిలిచిన వాడే మనవాడు అని వారిని ఎప్పుడూ కంటిపీరెప్పల కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. గత ఎన్నికల సమయంలో మోసగాళ్లను నమ్మి మోసపోయామని ఇప్పుడు స్థానిక సంస్థలలో కార్యకర్తలు గ్రామ నాయకులు ఐక్యంగా ఉండి ఎక్కువ సీట్లు గెలుచుకోవాలని పిలుపునిచ్చారు. మండలంలోని పెదబాయి తండా మాజీ సర్పంచ్ సునీత రమేష్ తో పాటు 50 మందికి పైగా కార్యకర్తలు నాయకులు దయాకర్ రావు సమక్షంలో టిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ, వెంకటనారాయణ, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి.

**- ఎంపీడీవో కర్ణాకర్ రెడ్డి**




**హసన్ పర్తి, ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి):**
విద్యార్థులు ముందుగానే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ వైపునకు దూసుకెళ్లాలని హసన్ పర్తి ఎంపీడీవో కర్ణాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోనీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మంగళవారం నెహ్రూ యువకేంద్రం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన విజేతల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎంపీడీవో కర్ణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గం వైపుగా పయనిం చాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా సమాజంలో గౌరవంగా జీవించాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ సునీత, ప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి, విజయ లక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు శీలం పార్ధసారథి, వాసు దేవరావు, పూర్వపు వాలంటీర్ మంద రాజేష్, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం అధికారి బానోతు దేవీలాల్, ఆఫీ సు సిబ్బంది సి హెచ్. రాజేశ్వరరావుతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన యువతీ యువకులు పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు రంగరాజన్ పై దాడి హేయమైన చర్య

**-ధూప దీప నైవేద్య సంఘం మండల అధ్యక్షులు సదా నిరంజన్ సిద్ధాంతి**



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):**
చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి హేయమైన చర్య అని దాన్ని తీవ్రంగా ఖండించిన ధూప దీప నైవేద్య సంఘం ఎల్కతుర్తి మండల అధ్యక్షులు సదా నిరంజన్ సిద్ధాంతి మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర రాఘవరెడ్డి అనే వ్యక్తి ఒక సామాజిక విచ్ఛిన్నకర అరాచక ముఠాను తయారుచేసి స్వామీ జీలు అర్చక పురోహితులు లక్ష్యంగా దాడులు చేస్తున్నాడని జరిగిన సంఘటనని తీవ్రంగా పరిగణించి ముఠా నాయకుడు వీర రాఘవరెడ్డిని అతడి ముఠాను అరెస్టు చేసి ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని రౌడీ ముఠా వెనుక మద్దతుగా ఎవరెవరు ఉన్నారనే విషయాన్ని గుర్తించాలని పోలీస్ శాఖను కోరుతున్నట్లు ఇలాంటి సంఘటనలను భవిష్యత్తులో మళ్లీ పునరావృతం కాకుండా అరాచక ముఠాను కఠినంగా శిక్షించాలని అన్ని హిందూ సంఘాలన్నీ కలిసికట్టుగా జాగృతం అవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

## పసరగొండ లో టెంట్ వేసుకొని నిరసన తెలుపుతున్న భూ బాధితులు



**దామెర, ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా దామెర మండలం పసరగొండ గ్రామంలో భూ బాధితులు శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ ముందు టెంట్ వేసి న్యాయం కోసం పోరాటం చేస్తున్నారు. బీరన్న కురుమ సంఘానికి చెందిన 75 ఎకరాల భూమిని స్టోన్ క్రషర్ వారికీ విక్రయించారు. పూర్తి స్థాయిలో కొనుగోలు డబ్బులు చెల్లించకపో వడంతో భూ బాధితులు టెంట్ వేసుకొని నిరసనకు దిగారు. డబ్బులు చెల్లకుండా చెల్లించకుండా భూమి ఆక్రమించుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు బాధితులు పేర్కొన్నారు. వెంకటేశ్వర స్టోన్ క్రషర్ డబ్బులు చెల్లించకుండా కాల యాపన చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు బాధితులు క్రషర్ ముందు టెంట్ వేసుకొని నిరసన తెలుపుతూ.. క్రషర్ పనులను నిలిపివేశారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే చొరవచూపి శ్రీ వెంకటేశ్వర స్వామి నుండి రావాల్సిన డబ్బులు ఇప్పించాలని వేడుకుంటున్నారు. పసరుగొండ శివారులోని వెంకటేశ్వర స్టోన్ క్రషర్ యాజమాన్యం తీరుతో అక్కడ భూ బాధితులు గత నాలుగు రోజులుగా నిరసన తెలుపుతున్నారు. అధికారులు, నాయకులు చొరవ చూపి తమకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# నక్షా పైలెట్ ప్రాజెక్టు ద్వారా డిజిటల్ సర్వే

## -పైలెట్ ప్రాజెక్టు కింద వర్ధన్నపేట మున్సిపాలిటి




**వర్ధన్నపేట ఫిబ్రవరి 11**

**(ప్రజా జ్యోతి ):**

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రల లో చిన్న పట్టణాల అభివృద్ధి మౌళిక వసతులను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నక్షా అనే పైలెట్ ప్రాజెక్టు క్రింద ఇండియా మొత్తంలో 100 పట్టణాల కంటే ఎక్కువ ఎంపిక చేయడం జరిగింది. ఇట్టి ఎంపిక చేసిన ప్రక్రియలో తెలంగాణ రాష్టం నుండి ఎంపిక చేసిన 10 మున్సిపాలిటీలలో వర్ధన్నపేట మున్సీపాలిటి ఒక్కటి. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నక్షా కార్యక్రమంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద చేసే డిజిటల్ సర్వే హెలికాప్టర్ హైటెక్నాలజీ కలిగిన కెమెరాలతో ఏరియల్ భూ సర్వేలో మున్సిపాలిటీ పరిధి 41.43 కిలో మీటర్ల విస్తీర్ణంలో ఉన్న నివాస గృహాలు,చెరువులు,కుంటలు,కోళ్ల ఫారాలు, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు మరియు ఇతర సముదాయాలను కంప్యూటరీకరణ నిమిత్తం డిజిటల్ సర్వే చేయుటకు గాను నక్షా ప్రాజెక్టు ద్వారా మంగళవారం వర్ధన్నపేట మున్సిపాలిటీ లో సర్వే చేయడం జరిగింది.... 7

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై శిక్షణ



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 11**

**(ప్రజాజ్యోతి):**

త్వరలో నిర్వహించు గ్రామపంచాయతీ ఎన్నికల గాను మండలంలోని గట్ల నర్సింగాపూర్ రైతు వేదిక భవనం లో అధికారులకు శిక్షణ నిర్వహించినట్లు ఎంపీడీవో వీరేశం తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహ ణలో భాగంగా భీమదేవరపల్లి మండలంలోని 25 గ్రా మ పంచాయతీల సర్పంచులకు, వార్డు మెంబర్లకు ఎన్ని కలు నిర్వహించుటకు గాను మండలంలోని 25 గ్రామ పంచాయతీలను క్లస్టర్లకు గాను విభజించి 8 మంది స్టేజి వన్ అధికారులకు 8 మంది సహాయ అధికారులకు తోపాటు, 25 మంది అధికారులను స్టేజ్ టు అధికారు లుగా నియామకము కాబడినారు. వారందరికీ మంగళ వారం నామినేషన్ల స్వీకరణ, పరిశీలన ఎన్నికల ప్రక్రి యపై గట్ల నర్సింగాపూర్ రైతువేదికనందు శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ తదితర అం శాలపై శిక్షణ నిర్వహించారు. ఇట్టి శిక్షణ ఎంపీడీవో వీరే శం ,శిక్షకులు సుధాకర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



# ఝాన్సీ రెడ్డి లపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు



**రాయపర్తి,ఫిబ్రవరి09**
**(ప్రజాజ్యోతి):**

ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి లపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటీ శ్రీనివాస్ రెడ్డి ఆనాడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందని,కానీ ఆయన ఒంటెద్దు పోకడలతో అయకకు ఆయనే పార్టీ లోంచి బయటకు వెళ్లారని అన్నా రు.ప్రజా సేవ చేసే వారిని ప్రోత్సహిం చడమే తప్ప కించపరచడం ఝాన్సీ రాజేందర్ రెడ్డి కుటుంబానికి తెలియ దని అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా మూడు దశాబ్దాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, తమ సేవల్ని మరింత విస్తరించాలని రాజకీయాల లోకి వచ్చిన ఝాన్సీ రెడ్డి కుటుంబ సేవ దృక్పథం గురించి బిఆర్ఎస్ నాయకు లు మాట్లాడడం, విడ్డూరంగా ఉందని అన్నారు.



# స్నేహ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు గైడ్స్ పంపిణీ




**హసన్ పర్తి, ఫిబ్రవరి11**
**(ప్రజాజ్యోతి):**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లాపూర్ విద్యార్థులకు స్నేహ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్లు అందజేయడం జరిగి ంది. స్నేహ ఉద్యో గుల సంఘ అధ్యక్షులు సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో, శ్రద్ధతో విద్యా విషయాలపై దృష్టి సారించి పదవ తరగతిలో మంచి మార్కులతో విజయం సాధిం చాలని పేర్కొన్నారు. అదేవిధంగా సంఘ సలహాదారులు మురళీధర్ మాట్లాడు తూ విద్యా ర్థులు చెడు అలవాట్లు జోలికి పోకుండా తల్లిదం డ్రుల, ఉపాధ్యాయుల ప్రోత్సా హంతో ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచు కొనిఆ వైపుగా కృషి చేసి గ్రామానికి పాఠశా లకు గొప్ప పేరు తీసుకురావా లని అభి లాషిం చారు. అదేవిధంగా పాఠశా ల ప్రధానో పాధ్యాయులు పుల్ల సంపత్, మహమ్మద్ ముంతాజ్ అలీ మాట్లా డుతూ స్నేహ ఉద్యోగుల సంఘ సేవలు ఎల్లవేళలా ఉండాలని పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి అం దిస్తున్న సేవలు గ్రామ విద్య అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. స్నే హ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నేదునూరి సాంబ య్య, సలహా దారు లు మురళీధర్, మధుసూదన్ రెడ్డి, కుమారస్వామి మరియు సంఘ సభ్యు లు చేరా లు,రాజయ్య, దామో దర్ ,పాఠశాల ప్రధానో పాధ్యాయులు పుల్ల సంపత్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

# కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం



**డోర్నకల్ ఫిబ్రవరి 11**
**(ప్రజాజ్యోతి):**

మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోప య్య స్వామి కల్యా ణం మంగళవారం కన్నుల పం డువగా నిర్వహిం చారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ కులమతాల కతీతంగా బోనాలు అమ్మవారికి సమ ర్పించారు. కోలాటాలతో అ మ్మవారి ఊరేగింపు నిర్వహించారు. వేద పండితుల సమక్షంలో మంగళవా యిద్యాల నడుమ అమ్మవారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ మాట్లాడుతూ శ్రీలక్ష్మీ తిరుప తమ్మ కల్యాణానికి సాదరంగా ఆహ్వానించిన గ్రామ ప్రజలకు, నాయకులకు,అక్క చెల్లెళ్ళకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ గ్రామ ప్రజలందరికీ శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి కల్యాణ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మొక్కులు చె ల్లించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామ్మూర్తి, వీరభద్రం,సాయి ప్రియ తం, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీని వాస్ యాదవ్,గ్రామ పెద్దలు, రైతు సమన్వయ కమిటి అధ్యక్షులు నంజ్యా ల మధు సూదన్ రావు, మాజీ సర్పంచ్ జువ్వాజి రాంప్రసాద్, మండల అధ్యక్షులు డిఎస్ జగదీష్ ,మాజీ ఉపసర్పంచ్ శేషయ్య, మాజీఎంపీటీసీ నాగమణి, వెంకటేశ్వర్లు, వెంకటాచారి , సామినేని సతీష్, సోషల్ మీడియా ఇన్చార్జులు తరుణ్, నవీన్ లు, గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

